KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 181 | సోమవారం 02 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

# సీఎం రేవంత్‌కి ఒక కన్ను రాహుల్ గాంధీ మరోకన్ను నరేంద్ర మోడీ..




2 లో

- తెలంగాణ ప్రజలపై రేవంత్ ప్రతాపం: హైడ్రా కూల్చివేతలపై మండిపడ్డ బీఆర్ఎస్
- సీఎం రేవంత్ తప్పులు చేస్తే కూడా రాహుల్, మోడీ మౌనమేనెందుకు ?
- రైతుల కష్టాలను విస్మరించిన రేవంత్ ప్రభుత్వం
- కాంగ్రెస్ విశ్వసనీయత నాశనం చేస్తున్న సీఎం రేవంత్ -ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు జపాన్ ప్రతినిధులు






2 లో


తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాంపల్లి గన్ పార్క్ , సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వంటి ప్రాముఖ్యమైన ప్రాంతాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రధాన కార్యక్రమానికి జపాన్ ప్రతినిధి బృందం ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ నేతృత్వంలోని జపాన్ ప్రతినిధి బృందం ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకుంది.నేడు ఉదయం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకల్లో వారు పాల్గొంటారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ సినిమా ఓవర్ : రాజగోపాల్ రెడ్డి



2 లో

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కథ ముగిసిపోయిందని... ఆ సినిమా ఓవర్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తెలంగాణలో బీఆర్ఎస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.




తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- క్రాంతి న్యూస్



## ఈ నెల 5న

# తెలంగాణ క్యాబినెట్ భేటీ

- ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంపై మంత్రులతో ముఖ్యమంత్రి సమీక్ష
- రాజీవ్ యువ వికాసంపై భారీ ఫిర్యాదులు - అర్హులే లబ్ధిదారులుగా ఉండాలంటూ స్పష్టమైన దిశా నిర్దేశం
- ఉద్యోగుల సమస్యల నివేదికపై భట్టి విక్రమార్క వివరాలు -కేబినెట్ చర్చ అనంతరం కార్యాచరణ నిర్ణయం

ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు.

2 లో

# లోకేష్ కోసం పవన్‌ను కూడా డమ్మీ చేశారు..!



2 లో

- తెలుగుదేశం కండువా కప్పుకుంటేనే పథకాలు
- రాష్ట్రానికి ఫ్లైట్ ఖర్చులు తప్ప మిగతా ఉపయోగం లేదంటూ టీడీపీపై తీవ్ర విమర్శలు
- జగన్ హత్యాయత్నం యత్నమేనా? హెలికాప్టర్ ఘటనపై తీవ్ర ఆరోపణలు చేసిన ప్రకాష్ రెడ్డి

# కాంగ్రెస్‌లో కేసీఆర్‌కు మహేష్ గౌడ్ పెద్ద కోవర్టు

## :బీజేపీ ఎమ్మెల్యేల ఆరోపణ

- ఈటల రాజేందర్‌ని రాజకీయంగా దెబ్బ తీయాలనే కుట్ర
- కేసీఆర్‌తో ఫోన్ మాట్లాడారన్న ఆరోపణ నిరాధారం - 24 గంటల్లో ఆధారాలు చూపండి
- మహేష్ గౌడ్ గతంలో కవితకు మద్దతు ఇచ్చినవారే
- బీజేపీలో లీడర్ల ఇమేజ్ జీర్ణించుకోలేక కుట్రలు: మహేష్ గౌడ్‌పై బీజేపీ నేతల ఫైర్"



2 లో



2 లో

# విందులు,వినోదాల కోసమే

## అందాల పోటీలకు రూ.250 కోట్లు: హరీశ్ రావు

- మిస్ వరల్డ్ కంటే మూసీ, హైడ్రా ప్రాజెక్టులు ముఖ్యమే కాదు?
- రియల్ ఎస్టేట్ డౌన్, ఉద్యోగాలు కరువు
- విందులు, వినోదాల కోసం ప్రజాధనం వృథా చేస్తున్న కాంగ్రెస్
- పదేళ్లలో కేసీఆర్ నిర్మించిన తెలంగాణను ఏడాదిన్నరలోనే కూల్చారు - హరీష్ రావు

కాంగ్రెస్ నాయకుల విందులు, వినోదాల కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించారు తప్ప రాష్ట్రానికి ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి హరీశ్. అందాల పోటీల కోసం ప్రభుత్వ రూ.250 కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. అందాల పోటీల్లో రేవంత్ రెడ్డి దగ్గర ఉండే ఇద్దరు దోస్తుల టార్చర్ తట్టుకోలేక.. ఇంగ్లాండ్ కంటెస్టెంట్ పోటీ నుంచి విరమించుకొని మధ్యలో నుంచే ఆమె దేశానికి వెళ్లిపోవడం అవమానకరమన్నారు. అందాల భామల్ని చూడడానికి ఐదు సార్లు పోయిండు రేవంత్ రెడ్డికి.. ఒక్కసారి ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆగిపోయాయని రైతుల వద్దకు వెళ్ళడానికి సమయం దొరకలేదా? అని ప్రశ్నించారు.. మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.

# మోడీ ప్రభుత్వం దేశ ప్రజల్ని తప్పుదారి పట్టించింది.. సీడీఎస్ ప్రకటనపై ఖర్గే..



2 లో

ఇటీవల పాకిస్తాన్‌పై భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్'లో కొన్ని వైమానిక నష్టాలు కలిగినట్లు ఈ రోజు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్ చౌహాన్ అంగీకరించారు. తప్పులను సరిదిద్దుకున్న తర్వాత వ్యూహాత్మకంగా పాకిస్తాన్‌లోకి వెళ్లి దాడులు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని సీడీఎస్ చెప్పిన కొన్ని గంటల తర్వాత కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వంపై దాడి చేశారు. ప్రభుత్వం ఈ దేశాన్ని తప్పుదారి పట్టించిందని ఆరోపించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# నేటి మాట

మనకు రెండు రకాల విద్యలు అవసరం. ఒకటి జీవనోపాధినిచ్చేది. మరొకటి ఎలా జీవించాలో నేర్పేది.



మార్టిన్ లూథర్ కింగ్

- యూపీఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు
- బీసీ బిల్లుల కోసం త్వరలో కార్యాచరణ- కవిత ప్రకటన
- కవిత రాజకీయ వ్యాఖ్యలపై తెలంగాణలో తీవ్ర చర్చ
- రేవంత్‌రెడ్డి 'జై తెలంగాణ' అనాలి
- అమరవీరులకు నివాళులు అర్పించాలి- కవిత



2 లో

# తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్..

తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్ నిలిచింది. యూపీఎఫ్ నూతన కార్యవర్గంఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. కన్వీనర్ గా బొల్లా శివశంకర్, అడ్వైజర్ గా గట్టు రామచందర్ రావును నియమించారు. అనంతరం తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో కవిత సమావేశం నిర్వహించారు. త్వరలోనే బీసీ బిల్లులు సాకారం అయ్యేందుకు కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# బీసీ కోటాలో నాకు మంత్రి పదవి ఇవ్వండి: విజయశాంతి

- కేబినెట్ విస్తరణ ముందు కాంగ్రెస్ నేతల తహతహ - మీనాక్షిని కలిసిన సీనియర్లు
- ముందుగా కోటా, తర్వాత పదవి -బీసీ ప్రాతినిధ్యానికి విజయశాంతి డిమాండ్
- జూన్ మొదటివారంలో కేబినెట్ విస్తరణ



2 లో

## విందులు,వినోదాల కోసమే అందాల పోటీలకు రూ.250 కోట్లు: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీశ్ ..రేవంత్ సర్కార్ వచ్చాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి..పట్టుమని 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ బాగా నడిచేది..కానీ నేడు భూములు కొనేవారు లేరన్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఈగలు తోలుతున్నారని సెటైర్ వేశారు హరీశ్.

కాంగ్రెస్ నాయకుల పరిస్థితి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అన్నట్లు ఉందని ఫైర్ అయ్యారు. వెల్ఫేర్ స్కీంలు అమలు చేయమంటే ఉన్న పథకాలుకు ఎసరు పెడుతున్నారని ధ్వజమెతతారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక రోడ్లన్నీ గుంతలుగా మారాయని...తట్టెడు మట్టి పోసే పరిస్థితి కూడా లేదన్నారు. పదేండ్లలో కేసీఆర్ తెలంగాణను నిలబెడితే ఏడాదిన్నరలోనే రేవంత్ పడగొట్టిండన్నారు. రాజీవ్ యువశక్తితో కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి జరుగుతుందని విమర్శించారు.

## ఈ నెల 5న తెలంగాణ క్యాబినెట్ భేటీ

మొదటి పేజీ తరువాయి

రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ది దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

## సీఎం రేవంత్‌కి ఒక కన్ను రాహుల్ గాంధీ అయితే మరోకన్ను నరేంద్ర మోడీ..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన జనాల పైనే రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారని.. హైడ్రా తో ఇళ్లను కూలగొట్టడం, రైతుల ధాన్యం కొనక పోవడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కూడా రెండు కళ్ళ సిద్ధాంతం తో పని చేస్తున్నారని..

ఒక కన్ను రాహుల్ గాంధీ అయితే మరోకన్ను నరేంద్ర మోడీ అని ఆరోపించారు.

అందుకే రేవంత్ రెడ్డి ఎన్ని తప్పులు చేసినా ఇద్దరూ వెనుకేసుకొస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ చెప్పారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీలో కూర్చొని ఆ కుర్చీని, కాంగ్రెస్ పార్టీ క్రెడిబుల్టీని విధ్వంసం చేశారన్నారు. అమ్మడం, కొనడం సీమాంధ్ర నాయకుల దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేర్చుకున్నారని.. ఏఐసీసీ సైతం హస్త గతం చేసుకున్నారని విమర్శించారు.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నక్కల పాలైనట్టుగా రేవంత్ రెడ్డి అండ్ కంపెనీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పెద్దల దుర్మార్గానికి విధ్వంసం గురవుతుందన్నారు. ఐదుసార్లు అందగత్తెలను చూడటానికి టైం స్పెండ్ చేశారని ఆరోపించారు. రైతుల కళ్ళలో కన్నీళ్లు వస్తున్నాయని.. ఒక్క దాన్యం కేంద్రాన్ని కూడా పరామర్శించలేదని ఎద్దేవా చేశారు. అందాల పోటీలలో జరిగిన ఎంక్వయిరీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని.. దొంగలెవరో, దొరలు ఎవరో బయటపడుతుందన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ సినిమా ఓవర్ : రాజగోపాల్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టుల పేరు మీద లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబులు నింపారని ఆరోపణలు చేశారు.

కాళేశ్వరం విషయంలో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు, ఆయనను పిచ్చాసుపత్రిలో చేర్చాలని చురకలు అంటించారు. ఇక అటు మంత్రి పదవిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధిష్టానంపై నమ్మకం ఉంది.. మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నా అన్నారు. సుదర్శన్ రెడ్డి –రాజగోపాల్ రెడ్డిలో ఎవరిని మంత్రి పదవి వరిస్తుందో అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మంత్రి పదవిపై నిర్ణయం మొత్తం కాంగ్రెస్ అధిష్టానందే అంటూ పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా, తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టింది.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు జపాన్ ప్రతినిధులు

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాంపల్లి గన్ పార్క్ , సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వంటి ప్రాముఖ్యమైన ప్రాంతాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ప్రధాన కార్యక్రమానికి జపాన్ ప్రతినిధి బృందం ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ నేతృత్వంలోని జపాన్ ప్రతినిధి బృందం ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకుంది.నేడు ఉదయం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకల్లో వారు పాల్గొంటారు.



అంతేకాక, ఈ బృందం ఐటీసీ కాకతీయ హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కితాక్యూషూ సిటీతో పరస్పర సహకార ఒప్పందంపై సంతకాలు చేయనుంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా కితాక్యూషూ నగరాన్ని సందర్శించారు. అప్పట్లో ఆహ్వానం అందుకున్న మేయర్ ఈ వేడుకల కోసం ప్రత్యేకంగా హాజరవుతున్నారు. గతంలో అధిక కాలుష్యంతో బాధపడిన కితాక్యూషూ నగరం ఇప్పుడు పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ నగరానికి సైతం పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో ఈ ఒప్పందం ద్వారా సహకారం లభించే అవకాశముంది.

## బీసీ కోటాలో నాకు మంత్రి పదవి ఇవ్వండి: విజయశాంతి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నేతలతో రాష్ట్ర ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వరుస భేటీలు అవుతున్నారు. ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు,డీసీసీ అధ్యక్షులతో కొన్ని రోజుల నుంచి వరుస సమీక్షలు జరుపుతున్నారు. ఈ క్రమంలో జూన్ 1న వరంగల్, నాగర్ కర్నూలు జిల్లాల నేతలతో భేటీ అయ్యారు.అలాగే మెదక్,ఆదిలాబాద్,కరీంనగర్ ఎంపీ అభ్యర్థులతో కూడా భేటీ అయ్యారు. పార్టీ ,ప్రభుత్వ పనితీరుపై ఆరాదీశారు.

కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ, మంత్రి కొండా సురేఖ కూడా మీనాక్షి నటరాజన్ ను కలిశారు. జిల్లా నేతలు ఇచ్చిన ఫిర్యాదులతో మీనాక్షిని కలిసి వివరణ ఇచ్చారు కొండా సురేఖ.విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకోవాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్ ను కలిశారు. 15 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఈసందర్భంగా బీసీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని విజయశాంతి కోరారని సమాచారం.

జూన్ ఫస్ట్ వీక్ లో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్ర కేబినెట్ ల 12 మంది మంత్రులు ఉన్నారు. ఇంకా మరో ఆరుగురికి చాన్స్ ఉంది. దీంతో ఆశావహులు ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేస్తున్నారు.

## లోకేష్ కోసం పవన్‌ను కూడా డమ్మీ చేశారు..!

మంత్రి నారా లోకేష్ కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కూడా డమ్మీ చేశారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.. అనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తెలుగుదేశం కండువా కప్పుకుంటేనే పథకాలు ఇస్తాం అంటున్నారు? అని మండిపడ్డారు.. రాష్ట్రంలో ఎమ్మెల్యేల అందరికీ కమీషన్లు వస్తున్నాయి. ఇసుక, మట్టి, మద్యం ఏదీ వదలడం లేదు.. అన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.. దొంగలే.. దొంగ దొంగ అని మాట్లాడుతున్నారు.. వైఎస్ జగన్ మీద కేసులు పెట్టి మీరు జనంలోకి వెళ్లగలుగుతారా..? అని ప్రశ్నించారు.. మీకు ఓటు వేసినందుకు మహిళల గొంతు కోశారు. రాష్ట్రానికి ఫ్లైట్ ఖర్చులు తప్ప మీ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఫైర్ అయ్యారు..

జిల్లాలో హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయి అని విమర్శించారు. ఇక, రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్ జగన్ పర్యటన, హెలికాప్టర్‌లో సాంతికే లోపాలపై మరోసారి స్పందించి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి%ొ% హెలికాప్టర్ కనపడగానే పోలీసులు వెనక్కి వెళ్లారు.. భద్రత వైఫల్యంతో మా మీద అక్రమ కేసులు పెడుతున్నారు అని దుయ్యబట్టారు.. అయితే, జగన్మోహన్ రెడ్డి హత్య కు ప్లాన్ చేశారు అంటూ సంచలన ఆరోపణలు చేశారు.. హెలికాప్టర్ దిగనీయబోమంటూ ఒకామె మాట్లాడుతున్నారు.. పోలీసులను. మమ్మల్ని కార్యక్రమానికి రాకుండా అడ్డుకోవడానికి మాత్రమే ఇచ్చారు అని విమర్శించారు.. రాప్తాడులో 350 మంది మీద అక్రమ కేసులు పెట్టారు. రాప్తాడులో ఇప్పటికే ముగ్గురిని హత్య చేశారన్న ఆయన.. పార్టీ లో ఎవరు క్రమ శిక్షణ తప్పిన తప్పిస్తాం.. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వారిని ఎంకరేజ్ చేస్తే వారి పైన కూడా చర్యలు ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా క్రమశిక్షణ ఉల్లంఘన కింద 120 మంది పై చర్యలు తీసుకున్నామని వెల్లడించాడు..

## కూటమి పాలనతోనే అభివృద్ధి పరుగులు : మంత్రి నాదెండ్ల మనోహర్

‘గత ప్రభుత్వ హయాంలో చతికిలబడ్డ అభివృద్ధిని మళ్లీ పరుగులు పెట్టించే విధంగా కూటమి పాలన సాగుతుంద’ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బిడ్డలకు బంగారు భవిష్యత్తు, ఉపాధి లభిస్తుందనే ఆశతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారు%ొ% వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో మనం నిలబెట్టాలని కూటమి శ్రేణులకు సూచించారు.

రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు వేధిస్తున్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామన్నారు. పిఠాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా వాకపల్లి దేవి సూర్యప్రకాశ్, వైస్ ఛైర్మన్ గా గాది రాజాబాబు, డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 02-06-2025సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాం కాబట్టే ఈ రోజు ఇటువంటి కార్యక్రమం చేసుకోగలుగుతున్నాం. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి.

ముఖ్యంగా పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్ ని 70 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. అందుకు తగ్గట్టే పవన్ కళ్యాణ్ ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. రోడ్లు, మౌలిక వసతుల కల్పన, రైల్వే వంతెనలు ఇలా అని పనులను శరవేగంగా చేస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారు.

దళిత మహిళ వాకపల్లి దేవి సూర్యప్రకాష్ కి ఈ రోజు మార్కెట్ యార్డు ఛైర్మన్ గా అవకాశం కల్పించారు. ఈ పదవికి కోసం ఇద్దరు ముగ్గురు పోటీ పడినా పార్టీ కోసం వాకపల్లి దేవి దంపతులు పనిచేసిన విధానం నచ్చి పవన్ కళ్యాణ్ దేవి వైపు మొగ్గు చూపారు.

రైతు సంక్షేమానికి పెద్ద పీట

కూటమి పాలనలో అన్నదాతల సంక్షేమానికి పెద్ద పీట వేస్తాం. వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1674 కోట్లు ధాన్యం బకాయిలు పెడితే కూటమి ప్రభుత్వం వచ్చిన నెలలోనే వాటిని చెల్లించాం. భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటసారిగా రూ.12,400 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాం.

దీనికి సంబంధించి 8 లక్షల మంది రైతులకు 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వారికి ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించాం. ఒకటో తేదీ ఆదివారం రావడంతో ముందు రోజే అంటే నిన్నే 68 లక్షల మందికి పెన్షన్లు అందించాం.

ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. రూ.13 వేలు వేతనం అందుకుంటున్నారని వైసీపీ హయాంలో పారిశుద్ధ్య కార్మికుల రేషన్ కార్డులు కోత పెట్టారు. అలాంటి పాలన మళ్లీ రాకుండా మనందరం కలిసికట్టుగా పని చేయాలి.

మూడు పార్టీలు కలిసి పని చేస్తేనే భవిష్యత్తు

కూటమిలోని మూడు పార్టీలు క్షేత్రస్థాయిలో కలిసి పని చేయడం అనేది అంత సులువు కాదు. కానీ మూడు పార్టీలు కలసికట్టుగా ఉంటేనే రాష్ట్రానికి, మనకు భవిష్యత్తు. గ్రామ స్థాయిలో పని చేసేటప్పుడు మనందరం ఒకే ఆలోచనతో ముందుకెళ్లాలి. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలి.

రాష్ట్రం ఆదాయం పెంచాలి, రైతాంగానికి ఎటువంటి కష్టం రాకుండా ఆదుకోవాలి. వారికి సకాలంలో రుణాలు మంజూరు అయ్యేలా చూడాలి. ప్రతి పంటకు మద్దతు ధర కల్పించేలా ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తున్నాం.

రాష్ట్రంలో పండిన ప్రతి గింజా కొన్నాం

రాష్ట్రంలో 48 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చింది. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది సరిపోదని ఢిల్లీ పెద్దలతో మాట్లాడాలని నన్ను ప్రత్యేకంగా ఢిల్లీ పంపించారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజా కొనేలా కేంద్ర పెద్దలను ఒప్పించారు.

అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే మన రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేదని విధంగా 5 కోట్ల 13 లక్షల గోతాలు రైతులకు అందించాం. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే కనివిని ఎరుగని విధంగా 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం. మనకు అన్నం పెట్టే అన్నదాతకు పార్టీలు ఉండవు. పార్టీలకు అతీతంగా వారిని ఆదుకోవాలి.

## తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్..

మొదటి పేజీ తరువాయి

కాగా.. తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత వ్యవహారం సంచలనంగా మారింది. కవిత.. కేసీఆర్‌కు రాసిన లేఖతో వివాదం మొదలు కాగా.. తాజాగా చిట్ చాట్‌లో చేసిన వ్యాఖ్యలతో మరింత ముదిరింది. కవిత వ్యాఖ్యలపై తెలంగాణ రాజకీయాల్లో వాడీవేడీ చర్చ జరుగుతుంది. ఆమె పార్టీ మారుతుందంటూ జోరుగా ప్రచారం సాగుతున్న వేళ.. కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ కవిత.. శనివారం కొత్త ఆఫీస్ ప్రారంభించారు. జాగృతి కార్యకలాపాలు నిర్వహించేందుకు గాను ఈ ఆఫీసును వినియోగించనున్నారు. ఆమె తన నివాసం పక్కనే కొత్త జాగృతి కార్యాలయాన్ని.. ఏర్పాటు చేశారు. అద్దె భవనంలో ఈ ఆఫీస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 02-06-2025కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా ‘జై తెలంగాణ’ అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. ‘జై తెలంగాణ’ అనాలి.

## కాంగ్రెస్‌లో కేసీఆర్‌కు మహేష్ గౌడ్ పెద్ద కోవర్టు’:బీజేపీ ఎమ్మెల్యేల ఆరోపణ

తెలంగాణ ఉద్యమనేతగా ఎంపీ ఈటల రాజేందర్ కు ఉన్న రాజకీయ ప్రతిష్టాను దెబ్బతీసేందుకు టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ తనదైన కట్టుకథలతో కుట్రలు పన్నుతున్నారని బీజేపీ ఎమ్మెల్యేలు విరుచుకపడ్డారు. ఆదివారం ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, రామారావు పవార్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరయ్యే విషయంలో ఎంపీ ఈటల శామీర్ పేటలో ఓ ఫామ్ హౌజులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుతో సమావేశమై, అక్కడి నుంచి మాజీ సీఎం కేసిఆర్ తో ఫోనులో మాట్లాడినట్ల టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిరాధార ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారిద్దరు సమావేశానికి సంబంధించిన ఆధారాలు 24 గంటల్లోగా బయటపెట్టాలి.

లేదంటే అదంతా కట్టుకథే అని అంగీకరించి తన తప్పును ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్?చేశారు. ఇలాంటి ఇమేజ్ ఉన్న లీడరు తమ పార్టీలో లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. కాంగ్రెసులో కేసిఆర్ కు అనుకూలంగా కోవర్టు రాజకీయాలు మహేష్?గౌడ్? చేస్తున్నారనే సంగతి అందరికి తెలుసన్నారు. నిజామాబాదుకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ 2014 లోకసభ ఎన్నికల్లో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు పరోక్ష మద్దతు ఇచ్చారని ఆరోపించారు. బిజెపిలో బీఆర్ఎస్ విలీనంపై కసరత్తు జరిగిందంటూ కవిత నిరాధార వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ఆ అంశంపై బిజెపిని విమర్శించాలంటూ ఇచ్చిన సూచన మేరకు మహేష్ కుమార్ గౌడ్ కుట్ర పూరితంగా ఈటలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు.

## మోడీ ప్రభుత్వం దేశ ప్రజల్నితప్పుదారి పట్టించింది.. సీడీఎస్ ప్రకటనపై ఖర్గే..

ఇటీవల పాకిస్తాన్‌పై భారత్ జరిపిన ‘ఆపరేషన్ సిందూర్’లో కొన్ని వైమానిక నష్టాలు కలిగినట్లు ఈ రోజు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్ చౌహాన్ అంగీకరించారు. తప్పులను సరిదిద్దుకున్న తర్వాత వ్యూహాత్మకంగా పాకిస్తాన్‌లోకి వెళ్లి దాడులు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని సీడీఎస్ చెప్పిన కొన్ని గంటల తర్వాత కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని ప్రభుత్వంపై దాడి చేశారు. ప్రభుత్వం ఈ దేశాన్ని తప్పుదారి పట్టించిందని ఆరోపించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సింగపూర్‌లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS) ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, అడగవలసిన కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు ఉన్నాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేస్తేనే వీటిని అడగవచ్చు. మోడీ ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించింది. యుద్ధంపై నిజాలు ఇప్పుడు తెలుస్తున్నాయి” అని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కార్గిల్ సమీక్ష కమిటీ తరహాలో స్వతంత్ర నిపుణుల కమిటీ ద్వారా రక్షణ సంసిద్ధతపై సమగ్ర సమీక్షకు కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## అవినీతి ఆస్తి పంపకం కోసమే గొడవలు : కిషన్ రెడ్డి



గులాబీ పార్టీ లో ముసలంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. 2014-2023 మధ్య కేసీఆర్నే తృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ లో రూ. లక్ష కోట్ల అవినీతి చేశారని పేర్కొన్నారు. ఈ అవినీతి సొమ్మును పంచుకోవడంలోనే ఇప్పుడు కేసీఆర్ కుటుంబంలో కేటీఆర్ , కవిత, హరీష్ రావు మధ్య గొడవలు జరుగుతున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఇది పార్టీలోని అంతర్గత సంక్షోభానికి నిదర్శనమని ఆరోపించారు. కవిత రాసిన లేఖతో బీఆర్ఎస్‌లో సంక్షోభంపై వస్తున్న వార్తలపై ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ విజన్ ఉన్న నాయకుడు అని తెలిపిన కిషన్ రెడ్డి.. ఆయన వల్లే దేశంలో అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.. 11 మందికి శౌర్య పతకం




తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

# "ప్రణీత్ ఫ్లోరా"ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని "ప్రణీత్ ఫ్లోరా" లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా వంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కనిపిస్తామని అన్నారు. అదే విధంగా ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాటనిలుపుకున్న మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు

**-ఇచ్చిన హామీని నెరవేర్చడమే సీతక్క మాట**

**-రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు అధ్యక్షులు బాదం ప్రవీణ్**



మల్లంపల్లి, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్ష నేత, ఉద్యమ కారుడిపై గౌరవంతో మల్లంపల్లి మండలానికి జే.డి మల్లంపల్లి మండలం గా నామకరణం చేపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ని జే. డి మల్లంపల్లి గా ప్రకటించిన సందర్భంగా మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీజెడ్పి చైర్మన్, కీర్తిశేషులు కుసుమ జగదీష్, పేరుమీద శనివారం రోజున జేడీ మల్లంపల్లి మండలంగా జీవో జారీచేసిన పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క కు ఆయనజగదీష్ అభిమానిగా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన జగదీశ్ ఉద్యమ కాలంలో మల్లంపలి మండల ఏర్పాటుకోసం నిరంతరం పోరాటం చేసాడని అన్నారు. జగదీశ్ మరణం అనంతరం

బిఆర్ఎస్ నాయకులు మల్లంపల్లి మండలాన్ని ఆయన పేరుమీద జేడి మల్లంపల్లి మండలంగా ప్రకటిస్తామని ఆయన దశదినకర్మ రోజున ప్రసంగాలకే పరిమితమై ప్రగల్బాలు పలికారనిఅన్నారు. తరువాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో తూతూ మంత్రంగా మల్లంపల్లిని మండలంగా ప్రకటన చేశారని పేర్కొన్నారు. ఎలక్షన్ల ప్రచారంలో మల్లంపల్లి కి వచ్చిన సందర్భంలో సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి మండలాన్ని జెడి మల్లంపల్లి మండలంగా మండలఏర్పాటు చేసి ఉద్యమ కారుడికి గుర్తింపు దక్కేలా చేస్తామని అన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి సీతక్క మాటను నిలుపుకున్నారని అన్నారు. జగదీష్ దశదినకర్మ రోజున టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన విదంగా మల్లంపల్లి మండల కేంద్రంలో జగదీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ప్రవీణ్ టిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

# గోల్డ్ మెడల్ సాధించిన నందిని కి శుభాకాంక్షలు తెలిపిన రాజు స్వేరో



వరంగల్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): వరంగల్ జిల్లా ఆసియా అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో భారత క్రీడాకారుల స్వర్ణ సంబరం కొనసాగుతోంది. సోమవారం జరిగిన పోటీల్లో ఏకంగా ముగ్గురు, అథ్లెట్లు పసిడి పతకాలు కొల్లగొట్టారు. తెలుగమ్మాయి అగసర నందిని మహిళల హెప్టాథ్లాన్ 5941 పాయింట్లతో విజేతగా నిలిచింది. ఈ క్రమంలో సోమా బిశ్వాస్ 2005, స్వప్నా బర్మన్ 2017 తర్వాత ఆసియా అథ్లెటిక్స్‌లో స్వర్ణం నెగ్గిన మూడోభారతమహిళా హెప్టాథ్లెట్‌గా నందిని రికార్డుకెక్కింది. ఈసందర్భంగా తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం పరకాల పట్టణానికి చెందిన బొచ్చు రాజు స్వేరో వరంగల్ ఎంపీ కంటెస్టెంట్ మాట్లాడుతూ నందిని స్వేరో గురుకుల పాఠశాలలో చదువుతూ అప్పటి గురుకుల పాఠశాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రోత్సాహంతో పేదింటి బిడ్డలను ప్రపంచ వేదికపై నిలబెట్టినందుకు మహా మేధావి ఆర్ఎస్పి ఇచ్చిన మెలకువలు వారి ప్రోత్సాహం వలన మట్టిలోని మాణిక్యాన్ని వెలికితీసిన మహా నాయకుడు అతడు చెప్పిన విద్యవల్ల నందిని రాష్ట్రాలలో, వివిధ దేశాలలో క్రీడ పోటీలలో ముందంజలో నిలుస్తూ నేడు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు నందిని స్వేరోకు రాజు స్వేరో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# జ్యోతి మల్హోత్ర, భయ్యా సన్నీ యాదవ్‌ను కలిపి విచారిస్తున్న ఎన్ఐఏ..!



క్రాంతి న్యూస్: వారం రోజులైనా యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ జాడ తెలియలేదు. చెన్నై ఎయిర్ పోర్ట్ లో దిగగానే యూట్యూబర్ సన్నీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చెన్నైలో రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జ్యోతి మల్హోత్ర, సన్నీలను కలిపి ఎన్ఐఏ విచారిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే మల్హోత్ర అరెస్టు చేసి జైలుకు పంపారు. వారం రోజులైనా సన్నీ యాదవ్ తమ దగ్గర ఉన్నాడని ఎన్ఐఏ చెప్పడం లేదు. పాకిస్థాన్లో వీడియోలు చేసి దుబాయ్ మీదుగా చెన్నైకి చేరుకున్నాడు భయ్యా సన్నీ యాదవ్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నవారితో సమావేశమైన వీడియోలు బయటికి వచ్చాయి. ఇతడితో సంబంధాలు ఉన్న వాళ్ళతో సమావేశంపై ఆరా తీస్తోంది ఎన్ఐఏ.

కాగా.. రెండ్రోల కిందట సన్నీ యాదవ్ తండ్రి రవీందర్ భయ్యా సన్నీ యాదవ్ ను చెన్నైలో అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. సన్నీ యాదవ్ స్నేహితుడు చెర్రీని ఇంట్లో 29న గుర్తుతెలియని వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సెంట్రల్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు మా ఇంటికి కూడా వచ్చారన్నారు. కొన్ని పత్రాలు పరిశీలించారని మరికొన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారని వెల్లడించారు. మా అబ్బాయికి ఉగ్రవాదులతో ఎలాంటి సంబంధాలు లేవు. సన్నీ యాదవ్ దేశ భక్తుడు.. పాకిస్తాన్ కు కేవలం బైక్ రైడర్ గానే వెళ్ళాడు.. పహల్గాం ఘటనకు ముందే పాకిస్తాన్ టూర్ కంప్లీట్ చేసుకుని వచ్చాడని తెలిపాడు. ఎవరు, ఎందుకు అదుపులోకి తీసుకున్నారో చెప్తే.. నేను కూడా వారికి సహకరిస్తానని తెలిపాడు. మా అబ్బాయి ఆచూకీ చెప్పాలి. లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపాడు.

# వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



నాగిరెడ్డిపేట ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):తాండూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి వైభవంగా బోనాలు సమర్పించారు. ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లికి నూతనంగా ఆలయం నిర్మించి అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలతో గ్రామదేవతలకు సుమారు 1500 బోనాలను సమర్పించారు. అనంతరం మహిళలు గ్రామదేవతలకు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డుగ్రహీత మందకృష్ణ మాదిగ తొలిసారిగా వరంగల్ నగరానికి విచ్చేసిన సందర్భంగా ఘనస్వాగతం



వరంగల్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వరంగల్ రైల్వే స్టేషన్లో, చిలువేరు శ్రీనివాస్ మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలతో సత్కరించి స్వాగతించారు. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా మే 31వ తేదిన అందుకొని పద్మశ్రీ అవార్డు పొంది న్యూఢిల్లీ నుండి తొలిసారి వరంగల్ నగరానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణకి ఘన స్వాగతం పలికారు. కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్ వరంగల్ రైల్వేస్టేషన్ లో మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి పూల మాలతో ఘనంగా సత్కరించి స్వాగతించారు. ఈ ర్యాలీలో మంద కృష్ణను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటఫలితంగానే ఎస్సీవర్గీకరణ జరిగిందని అన్నారు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుమేరకు మార్చి 20న నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 30 ఏళ్లుగా సుదీర్ఘపోరాటం ఫలితం రేవంత్ రెడ్డి హయంలో శాసనసభల్లో బిల్లు ఆమోదం పెట్టారని, అసెంబ్లీలో సభ్యులందరూ ఆమోదించారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. వీటిలో మాల, మాదిగ ప్రధాన మైనవి అనితెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం 1965లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం లోకూర్ కమిషన్ వేసింది. కమిషన్ నివేదక మాదిగలు అన్యాయానికి గురవుతున్నట్టు తెలిపింది. 1996 సంవత్సంలో ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఉద్యమాలు చేయడంతో, దశాబ్దాలుగా ఎస్సీవర్గీకరణ కోసం పోరాటంజరిగింది. ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. బిల్లుఆమోదం పొందిన నేపథ్యంలో ఎస్సీ సామాజికవర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎనిమిది మంది మావోయిస్టుల లొంగుబాటు



ములుగు ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):ములుగు జిల్లాలో నక్సలైట్ ఉద్యమానికి సంబంధించి ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. శనివారం జిల్లాలో ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయారు. వారు జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఎదుట తమ ఆయుధాలను వదిలి, సాధారణ జీవితం వైపు అడుగులు వేసే నిర్ణయం తీసుకున్నారు. లొంగుబాటు అయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకంగా రూ.25,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ, లొంగుబాటు చేసిన వారిలో మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, ఏరియా కమిటీకి చెందిన ఇద్దరు, పార్టీకి చెందిన ముగ్గురు, అలాగే మిలీషియా సభ్యులు ఇద్దరు ఉన్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శాంతియుత జీవితం వైపు మళ్లిన వారికి ప్రభుత్వం పునర్వాసన కార్యక్రమాల ద్వారా పూర్తి మద్దతు అందిస్తుందన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలను వీడి, సమాజంలో విలీనమవ్వాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం అని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పునరావాస పథకాల ప్రభావంతో మావోయిస్టు ఉద్యమంలో పాల్గొన్న పలువురు తాజాగా పోలీసులకు లొంగుతున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఈ పరిణామం రాష్ట్రంలో నక్సలైట్ సమస్య పరిష్కారానికి దారితీసే దిశగా ఒక మెరుగైన సూచనగా భావించబడుతోంది.

# ఎక్కడైనా రేషన్!

పిఠాపురం ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): కార్డుదారులు తమకు నచ్చిన లేదా దగ్గరగా ఉన్న చౌకధరల దుకాణం ద్వారా సరుకులు తీసుకునే అవకాశాన్ని కల్పించామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరిం చారు. పిఠాపురం నూకాలమ్మ గుడి వీధి 18వ వార్డులో చౌక ధరల దుకాణం ద్వారా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సరుకుల పంపిణీని ప్రారంభించారు. ఈ పోస్ యంత్రంపై కార్డుదారులు వేలిముద్ర వేసిన తర్వాత వారికి సరుకులను అందజేసి మాట్లాడారు. ప్రతి దుకాణానికి నిర్దేశించిన కోటా కంటే అదనంగా పదిశాతం సరుకులు పంపామని చెప్పారు. చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో ఎక్కడ తప్పు జరిగినా తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. కార్డుదారులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా అన్ని అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు. ప్రతి చౌక ధరల దుకాణం వద్ద డీలరు పేరు, షాపు నెం బరు ఇతర వివరాలు ప్రదర్శించడంతో పాటు వాటిపైనే డీఎస్‌వో, తహశీల్దార్, ఇతర అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ ఫోన్ల ద్వారా లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సరుకుల పంపిణీలో ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఉండే తెలపవచ్చునని చెప్పారు. తూకం, సరుకుల నాణ్యత తదితర అంశాల్లో లోపాలు ఉన్నా, సమయానికి తెరవకున్నా ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వీటిని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ నేతృత్వంలోని కేంద్ర కార్యాలయం నిరంతరం సమీక్షిస్తూ ఉం టుందని తెలిపారు. రేషన్ డిపోల ద్వారానే కార్డుదారులకు నిజాయితీగా సరుకులు అందు తాయని చెప్పారు. కాకినాడ పోర్టు ద్వారా జరిగే బియ్యం స్మగ్లింగ్ అరికట్టామని, అక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. రేషన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు.



షాపులు ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ప్రతి రోజూ ఉదయం 8నుంచి 12 గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ తెరిచి ఉంటాయని తెలిపారు. కాకినాడ జిల్లాలో 65 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు 71 వేల మంది ఉన్నారని గుర్తించామని, వీరికి ప్రతి నెలా 5వతేదీ లోగా సరుకులు అందించి ఫొటో లు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉం టుందని చెప్పారు. పింఛన్ల పంపిణీ మాదిరిగా గంటగంటకు, ప్రతి రోజూ సరుకుల పంపిణీ వివరాలు తెలిపేందుకు ప్రత్యేక యాప్ రూపొం దించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, కొత్తకార్డులు, సభ్యులు చేర్పు, తొలగింపు, చిరునామాల మార్పు తదితరాల కోసం చేసిన దరఖాస్తులను 21 రోజుల్లో పరిష్కరించి కొత్తకార్డులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పం తం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్,కలెక్టర్ సగిలి షాన్‌మోహన్, జేసీ రాహుల్‌మీనా,పాడా పీడీ చైత్రవర్షిణి, 18వ వార్డు కౌన్సిలరు పంపనబోయిన అన్నపూర్ణ పాల్గొన్నారు.

# పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి



ఆత్మకూరు ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ ప్రజలకు సూ చించారు. ఈ నెల 7న బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణం లోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఆదివారం ఆయా మతల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ పండుగలను అన్ని వర్గాల ప్రజలు మతసామరస్యంతో సంబరంగా చేసుకోవాలే తప్ప వివాదాలకు దారితీసే విధంగా ఉండకూడదని సూచించారు. ఏదైనా సున్నితమైన విషయాలు చోటుచేసుకున్నప్పుడు పెద్దలు వాటిని సవరించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ఆత్మకూరు ప్రాంతం ప్రశాంతతకు నిలయమని, ఇక్కడ హిందూ, ముస్లిం సోదరభావంతోకలిసి ఉండటం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని పండుగలను ఐక్యమత్యంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఆత్మకూరు అర్బన్ సీఐ రాము, ఎస్ఐ నారాయణరెడ్డి ఉన్నారు.

# వైద్య, ఆరోగ్యశాఖలో బదిలీలు షురూ..




విశాఖపట్నం ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):వైద్య, ఆరోగ్యశాఖలో బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. ఇప్పటికే ఇతర ప్రభుత్వ శాఖల్లో బదిలీలు జరుగుతుండగా.. ఆరోగ్యశాఖలో మాత్రం ఈ ప్రక్రియ ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల కాకపోవడం వల్లే కాస్త ఆలస్యమైంది. అయితే శనివారం రాత్రి ఆరోగ్యశాఖ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన విధి విధానాలను విడుదల చేసింది. దీంతో ఆరోగ్యశాఖలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయంతోపాటు బోధనాస్పత్రుల్లో ఐదేళ్ల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులందరికీ తాజా బదిలీల్లో స్థానచలనం కలగనున్నది. 25 ఏళ్ల తరువాత జూనియర్ అసిస్టెంట్లను కూడా బదిలీ చేస్తున్నారు. దీంతో అనేకచోట్ల పెరిగిన అవినీతి, వసూళ్ల వ్యవహారాలకు అడ్డుకట్ట పడేందుకు అవకాశం ఏర్పడుతుంది. కొన్నిచోట్ల కొత్తవారిని రానివ్వకుండాఎంతోమంది ఉద్యోగులు పాతుకుపోయారు. ఇటువంటి వారి వల్ల అనేకచోట్ల అవినీతికి ఆస్కారం ఏర్పడుతోంది. తాజా బదిలీల్లో ఇలాంటి వారంతా కొత్త ప్రాంతాలకు వెళ్లనున్నారు. దీనివల్ల అవినీతికి చెక్ పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. తాజా బదిలీలతో ఆరోగ్యశాఖలోని కీలక సెక్షన్లు, కేజీహెచ్, ఇతర ప్రభుత్వాస్పత్రుల్లోని కొన్ని విభాగాల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఇవీ మార్గదర్శకాలు..

బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను చూస్తే ఒకేచోట ఐదేళ్లు దాటి పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల్లో ఆఫీస్ బేరర్లుగా ఉండి ఒకే ఇనిస్టిట్యూట్‌లో మూడు నుంచి తొమ్మిదేళ్లలోపు పనిచేస్తున్న వారిని తప్పనిసరిగా మరో ఇనిస్టిట్యూట్ (లోకల్)కు మార్చాల్సి ఉంటుంది. లోకల్‌గా లేకపోతే బయటకు వెళ్లాల్సి ఉంటుంది. తొమ్మిదేళ్లు దాటితే తప్పనిసరిగా బదిలీ కావాలి. ఆఫీస్ బేరర్స్ కాని ఉద్యోగులు మూడు నుంచి ఐదేళ్లలోపు ఒకే ఇనిస్టిట్యూట్‌లో పనిచేస్తుంటే.. తప్పనిసరిగా లోకల్‌గా ఉన్న మరో ఇనిస్టిట్యూట్‌కు బదిలీ కావాల్సి ఉంటుంది. లోకల్‌గా వేకెన్సీ లేకపోతే తప్పనిసరిగా మరో ప్రాంతానికి వెళ్లాల్సిందే. ప్రతి ఉద్యోగి బదిలీ కావాలనుకుంటే ఐదు ప్రాంతాలను ఆప్షన్‌గా ఎంచుకోవచ్చు. ఈ మేరకు ఆయా కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగుల వివరాలను ఈ నెల మూడో తేదీలోగా కార్యాలయా ఆవరణలో డిస్ ప్లే చేయాల్సి ఉంటుంది. ఉద్యోగులు తమ దరఖాస్తులను బదిలీ అధికారికి మూడో తేదీలోగా అందించాలి. అలాగే ఏమైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన వివరాలను 4, 5 తేదీల్లోగా బదిలీలకు సంబంధించిన కంట్రోలింగ్ అధికారికి అందించవచ్చు. 6 నుంచి 8వ తేదీలోగా ఉన్నతాధికారులు ఆయా దరఖాస్తులను పరిశీలిస్తారు. 9న ఉద్యోగులు ఎంపిక చేసుకున్న స్థానాలతో కూడిన జాబితాను పొందుపరిచి గ్రీవెన్స్‌లను కోరుతారు. 10, 11 తేదీల్లో ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చు. 12 నుంచి 14వ తేదీల మధ్య అభ్యంతరాలను నివృత్తి చేసి తుది జాబితాను అధికారులు పొందుపరుస్తారు. అదేవిధంగా 15 నుంచి 17వ తేదీల మధ్య బదిలీలకు సంబంధించి కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తారు.

# కూటమి పాలనకు ఏడాది.. జనసేన కీలక నిర్ణయం..



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పాలనకి ఏడాది పూర్తవడంతో జనసేన కీలక నిర్ణయం తీసుకుంది.. ఈ నెల 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించనుంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఏర్పడ్డ ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన ఏడాది ఉత్సవాలు చేస్తోంది జనసేన. సుపరిపాలన ప్రారంభమై ఏడాది.. పీడ విరగడై ఏడాది అంటూ, ఈ నెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పండుగలా జరుపుకోవాలని జనసేన నిర్ణయించింది.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపుతో జనసేన కూటమి ప్రభుత్వానికి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తోంది. జనసేన నేతలు, శ్రేణులు తమ వాకిళ్లను రంగవల్లులతో అలంకరించాలనీ, ముగ్గుల పోటీలు నిర్వహించాలనీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి దిశానిర్దేశం అందింది. దీంతోపాటు సాయంత్రం దీపావళి తరహాలో దీపాలు వెలిగించి, టపాకాయలు కాల్చాలని సూచించారు. ఈ వేడుకలన్నింటినీ సోషల్ మీడియాలో పోస్టులు రూపంలో ప్రదర్శించాలని పార్టీ కోరుతోంది. ఈ సందర్భంగా డిజిటల్ క్యాంపెయిన్‌కి కూడా జనసేన శ్రేణులు సిద్ధమవుతున్నాయి.

సుపరిపాలన మొదలై ఏడాది%ొ% పీడ విరగడై ఏడాది.. సందర్భంగా 4వ తేదీన పండగలా నిర్వహించుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్.. సోషల్ మీడియాలో విస్తృతంగా ఈ వేడుకలపై డిజిటల్ క్యాంపెయిన్ చేయాలని.. సంక్రాంతి %-% దీపావళి కలబోసిన వేడుక నిర్వహించాలని.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తయింది. ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని పండగ చేసుకుందామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్టీ నాయకులు, వీర మహిళలు, శ్రేణులకి కేంద్ర కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చారు. ఈ నెల 4వ తేదీన సంక్రాంతి- దీపావళి పండుగను కలిపి చేసుకుందాము. ఈ వేడుకల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ లు చేయాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు.


# డీఎస్సీ అభ్యర్థులకు మోడల్ పరీక్ష



నంద్యాల ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):నంద్యాల జిల్లాలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం నాలు పట్టణాల్లో డీఎస్సీ మోడల్ పరీక్ష నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు బనగానపల్లె పట్టణాల్లో నిర్వహించిన మోడల్ పరీక్షలో 1500 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. నంద్యాలలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామపక్కి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను డీవైఈవో శంకర్‌ప్రసాద్ ఆవిష్కరించారు. ఆళ్లగడ్డలో జిల్లా గౌరవాధ్య క్షుడు భార్గవరామయ్య, ఎస్ఎం బాషా ఆధ్వర్యంలో, ఆత్మకూరు పట్ట ణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషా ఆధ్వర్యంలో, బనగాన పల్లెలో రాష్ట్ర నాయకుడ్ను రామపుల్లారెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు.

ఆత్మకూరు: డీఎస్సీకి సిద్ధమయ్యే అభ్యర్థులు ఒత్తిళ్లను అధిగమించి పోటీ పరీక్షల్లో రాణించాలని పీఆర్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా సూచించారు. పట్టణంలోని శ్రీపద్మావతి హైస్కూల్‌లో ఆదివారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో విషయ నిపుణులు వెంకటేశ్వర్లు నేతృత్వంలో డీఎస్సీ మోడల్ టెస్ట్ నిర్వహించారు. స్నేహ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆశా, పీఆర్‌టీయూ నాయకులు నూర్‌మహ్మద్, హుస్సేన్ సాహెబ్, దామరేకుల రవి, ప్రదీప్ కుమార్, సయ్యద్ మోయిద్దీన్, సాంబశివుడు, ముర్తుజా, షఫీవుల్లా, ఆరీఫ్, మోమిన్ వలి తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో మల్కాజ్గిరి ఎంపీగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న ఈటల రాజేందర్



కంటోన్మెంట్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): గంటన్నర పాటు ఊరేగింపు చేసి ఇంత గొప్ప సన్మానం చేసి మరోసారి మల్కాజిగిరి ప్రజానీకానికి గొప్ప స్ఫూర్తినిచ్చిన బొల్లారం కార్యకర్తలకు, నాయకులకు.. కంటోన్మెంట్ నాయకులకు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. సంవత్సర కాలంగా నన్ను మీరు దగ్గర నుండి చూస్తున్నారు అంతకు ముందు ఎమ్మెల్యేగా, ఆర్థిక మంత్రిగా, ఆరోగ్య మంత్రిగా రాజేంద్ర అన్న ఉండేవాడు అని చర్చించుకునేది, సంవత్సర కాలంగా మీకు మాకు ప్రత్యక్షంగా కలుసుకొని పని చేసుకునే అదృష్టం ఈ సంవత్సర కాలంలో దొరికింది. ఈ సంవత్సర కాలంలో మీరిచ్చిన స్ఫూర్తి మద్దతు చిరస్థాయిగా మీ గుండెల్లో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించినట్టుగా నేను భావిస్తున్నాను. ఆనాడు మీ దగ్గరకు వస్తే తెలిసిన వాళ్ళు, తెలియని వారు, చూసినవారు చూడని వారు.. ఏ ఇంటికి ఆ ఇల్లు, ఏ బస్తీకి ఆ బస్తీ నిండు మనసుతో ఆశీర్వదించి ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టారు. నాలుగు లక్షల మెజారిటీతో గొప్ప ఆధిక్యాన్ని ఇచ్చి నా భుజాల మీద గొప్ప భారాన్ని పెట్టినట్టుగా నేను భావిస్తున్నాను. ఎన్ని సేవలు చేసిన, ఎంత కష్టపడ్డా మీరు రుణం తీర్చుకుంటా అని నేను భావించట్లేదు కానీ ఉన్నంతలో మీకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు గర్వపడుతున్నాను. నా 20 ఏళ్ల రాజకీయంలో నో అనే పదం రాలేదు. హైదరాబాద్ కు నల్ల చట్టం వచ్చి కళ్ళముందే ఇల్లు కూలగొడతా ఉంటే ప్రజలను నిరాశ్రయులను చేస్తా ఉంటే మల్కాజ్గిరి ప్రజల అండతోనే హైడ్రా దుర్మార్గాలను ఆపగలిగాము. మూసి పక్కన పేదల ఇల్లు కూల్చిన నాడు, బ్యూటిఫికేషన్ పేరుతో ప్రజలు ఇబ్బంది పెడుతున్న నాడు ఇదే మల్కాజిగిరి ప్రజల అండతోటి పేద ప్రజల ఇల్లు కూలగొడితే ఖబర్దార్ అని చెప్పి హెచ్చరించి ప్రభుత్వం మెడలు వంచింది కూడా మీరు ఇచ్చిన విజయమే. రాబోయే కాలంలో కూడా మీరు మేము కలిసి ప్రజల సహకారంతో మరింత గొప్పగా నియోజక వర్గాన్ని తీర్చిదిద్దడంలో మీ బిడ్డగా నేను ప్రయత్నం చేస్తానని హామీ ఇస్తున్నాను. మీరు చేసిన ఈ సన్మానానికి పొంగిపోవడం కంటే బాధ్యత మరింత పెంచిందని భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నుండి పోటీచేసిన వంశీ తిలక్, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా మల్లికార్జున్, కిరణ్, శ్రీకాంత్, కిట్టు, ధనుంజయ చారి, కమలేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ సంఘాల, కాలనీల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెమలి అనిల్ బస్తీ పర్యటన



మల్లాపూర్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్షిప్ లోని డ్రైనేజీ సమస్యని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో అతిత్వరలో పరిష్కరిస్తాం అని నెమలి అనిల్ కుమార్ కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులు, టౌన్షిప్ వాసులతో కలిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ లో పర్యటించడం జరిగింది. ఈ సందర్బంగా గత 15 సంవత్సరాలుగా ఉన్న ప్రధాన డ్రైనేజీ సమస్యను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వారి సహకారంతో అతిత్వరలో సమస్యని పరిష్కరిస్తామని సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి, జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, గణేష్ , ఆంథోనీ, దయాకర్ రెడ్డి, పోశెట్టి, అశోక్, మూర్తి, కాలనీ సభ్యులు స్థానిక వాసులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన



బలిజిపేట ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): మండలంలోని శివరాంపురం గ్రామంలో తాగునీటి కోసం మహిళలు ఖాళీబిందెలతో ఆదివారం నిరసన చేపట్టారు. నెలరోజులుగా గ్రామంలో తాగునీటి కోసం వ్యవసాయబావులను, గొట్టపుబావులను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. విషయం తెలిసినా అధికారులు పరిష్కరించడం లేదని మహిళలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని ఆ గ్రామ మహిళలు కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి యమ్మల మన్మథరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 11న ఎంఆర్ఓ ఆఫీస్ ల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి తెలంగాణ రైతు సంఘం(ఏ ఐ కే ఎస్)జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పిలుపు



చిల్పూర్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): కృష్ణాజిగూడెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు గద్ద కుమార్ ఆధ్వర్యంలో కరపత్రం పంపిణి జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పంట రుణాల సాధనకై రైతంగ హక్కుల కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు పోరాటాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్రంలో జిల్లాల్లో అన్ని రకాల పంటలు పండించే రైతన్న సమస్యలు పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తుంది. ముఖ్యంగా వరి మొక్కజొన్న, పత్తి, మిర్చి, పొగాకు, నిమ్మ, మామిడి, అన్ని రకాల కూరగాయలు పండిస్తున్న రైతులు. పట్టు పప్పు దినుసులు పండిస్తున్న రైతుల హక్కుల కోసం రైతులు రక్షించుకోవడం కోసం రిజర్వ్ బ్యాంకు నిబంధనాల ప్రకారం బ్యాంకు డిపాజిట్ల నుండి జిల్లా రైతంగానికి 18 శాతం పంట రుణాలు ఇవ్వాలని 22% శాతం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాల్సిన బ్యాంకులు ప్రతి సంవత్సరం బ్యాంకర్ల కమిటీ సమావేశ పరిచే రైతులకు పంట రుణాలు ఇప్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతున్నది. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి 2025- 26 వానకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుంది. రైతులకు యంత్రాల, అద్దెలు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసాహారక, మందులు, కూళ్ళు కోసం గత్యంతరం లేక 5 నుండి 10 పైసల వడ్డీకి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తేవడం వలన అప్పుల భారం పెరగడంతో అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి రైతుల ఆత్మహత్యలు నివారించడానికి వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది. తెలంగాణ రైతు (ఏఐకేఎస్) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగానికి ఇచ్చిన హామీలకై హరిత విప్లవ పితామహుడు డా"యం ఎస్. స్వామినాథన్ సీపారసుల అమలు కోసం దేశానికి అన్నం పెట్టే అన్నదాతను రక్షించుకోవడానికి ఈ క్రింది డిమాండ్స్ సాధన కోసం జిల్లా వ్యాప్తంగా 2025 జూన్ 5.6 పంట రుణాలు ఇవ్వాలని బ్యాంక్ ల ఎదుట ధర్నాలు, జూన్ 11 న రైతంగ సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేయాలని చిల్పూర్ మండల రైతన్నలకు పిలపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు దేశ రైతంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి,దేశ వ్యాప్తంగా రైతు రుణాలు మఫీ చేయాలి, ఋణ వియోచన చట్టం చేయాలి, గిట్టుబాటు ధరల గ్యారంటీ చట్టం చేయాలి, కిసాన్ సమ్మాన్ నిధి సంవత్సరానికి 10 వేలు పెంచాలి, ఫసల్ బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా మార్చాలి, విద్యుత్ సవరణ బిల్లు వ్యవసాయ మార్కెట్ ప్రైవేటీకరణ ముసాయిదా వెనక్కి తీసుకోవాలి, దేశ రైతుంగా కార్పొరేట్ శక్తులకు.కట్ట బెట్టి విధానాన్ని వెనక్కి తీసుకోవాలి, రైతు వ్యతిరేక చట్టాలు రద్దు కోసం పోరాడిన రైతు నాయకుల, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి, ఎరువులు విత్తనాలు వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ పెంచాలి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరుచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారబోయిన బిక్షపతి, సాదం రామరాజు, జక్కుల యాదగిరి, కంచాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై అవగాహన సదస్సులు



ఇనుగుర్తి, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం, భూ రెవెన్యూ సమస్యలపై అవగాహన సదస్సులను ఇనుగుర్తి మండలంలోని గ్రామాలలో జూన్ 3 తారీకు నుండి నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ కే రవీందర్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో భాగంగా 3.6.2025 లాలు తండా, రాము తండా, పెద్ద తండా, 4.6. 2025 అయ్యగారపల్లి, చీన్యాతండా, లక్ష్మీపురం, 5.6. 2025 ఇనుగుర్తి, చిన్న ముప్పారం, 6.6.2025 పాత తండా, తారాసింగ్ తండ, మిట్యా తండ, 9.6.2025 కోమటిపల్లి, చిన్ననాగారం, గ్రామాలలో నిర్వహిస్తారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



వరంగల్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర అమరవీరులకు నా జోహార్లు జై తెలంగాణ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర అన్నివర్గాల ప్రజలకు, ఉద్యమ కారులకు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక బిఆర్ఎస్ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని, తెలంగాణరాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతోజీవించారన్నారు. రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం, సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుపెట్టడం జరిగిందన్నారు. నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడాన్ని గుర్తు చేశారు. ఈసందర్భంగా ఎంపీ రవిచంద్ర. నేరాలను అరికట్టేందుకు, ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు, పలు ఫ్లైఓవర్స్, అండర్ పనులు, నిర్మించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం, శాంతి భద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీప్రత్యక్ష పెట్టుబడులు తరలి వచ్చాయని, అమెజాన్, గూగుల్ ,మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళ జాతి సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని,వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పనచేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తిగావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా,అన్నపూర్ణగా,తీర్చిదిద్దారనిపేర్కొన్నారు. సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద,బడుగుబలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు పర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అన్నివర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య నందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనా దక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్య సించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగాసాయమందించారని,ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య,వితంతు,గీత,నేత,బీడీకార్మికులు,వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి,పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు. మాతా, శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్, అమ్మఒడి కార్యక్రమాలు, అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని, ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇదంతా కూడా ప్రత్యేకరాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ, పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టంచేశారు. ముఖ్యంగా2 కోట్ల,45లక్షలకు పైగా ఎకరాలకు సమృద్ధిగా సాగు నీరందించి తెలంగాణను సస్య శ్యామలమైన అన్నపూర్ణగా తీర్చిదిద్దారని తెలియజేస్తూ. రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు, దేశ విదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# దివంగత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా మెగా హెల్త్ క్యాంపు లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, 01 జూన్ (క్రాంతి న్యూస్ ): తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రోజున రామంతపూర్ డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కమ్యూనిటీ హాల్ లో మ్యాటిక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దివంగత నేత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి స్మారక ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని సాధించగలడు , ప్రతి మనిషి మంచి ఆహారం తీసుకొని వాకింగ్ ఎక్ససైజ్ చేసి ఆరోగ్యానికి కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ ఫ్రీ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బాబు యాదవ్, బోసానీ పవన్ కుమార్ చాంద్ పాషా, నరేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య క్రాంతి

సోమవారం 02 జూన్ 2025

epaper.krtvnews.com

# బ్రెయిన్ షార్ప్ గా ఉండాలంటే ఇలా చేయండి.. మస్తు షార్ప్ గా పనిచేస్తది..!

హెల్త్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):మన మెదడు చక్కగా పనిచేయాలంటే కొన్ని ముఖ్యమైన రోజువారీ అలవాట్లను పాటించడం చాలా అవసరం. ముఖ్యంగా జ్ఞాపకశక్తి బలపడాలంటే శరీరానికి విశ్రాంతి, సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత కీలకమవుతాయి. ఒక మంచి విషయం మనం మర్చిపోతే.. నిద్ర సరిగ్గా లేకపోవడం ఒక కారణం కావచ్చు. మన మెదడు రాత్రి నిద్రలో విశ్రాంతి తీసుకునే సమయంలోనే మనం రోజంతా అనుభవించిన విషయాలను జ్ఞాపకాలుగా భద్రపరుస్తుంది. 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది.



ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి, విటమిన్ ఇ లాంటి పోషకాలు మెదడుకు ఆహారంగా పనిచేస్తాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా కొవ్వు చేపలు (సాల్మన్, మాకెరెల్), బ్లూబెర్రీస్, బాదం, వాల్నట్స్ వంటి గింజలు, తృణధాన్యాలు మెదడుకు పోషణనిస్తాయి.

ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు వేగంగా నడక లేదా హృదయ స్పందనను పెంచే వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రవాహం మెరుగవుతుంది. ఇది ఏకాగ్రతను పెంచడంతో పాటు మానసిక స్పష్టతను కూడా అందిస్తుంది. దాంతో పనులపై మన దృష్టి మరింత కేంద్రీకరించబడుతుంది.

మనస్సులో ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల జ్ఞాపకాలు గుర్తుంచుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. ఆ కారణంగా సంగీతం వినడం, ప్రకృతిలో కొంత సమయం గడపడం లేదా హాబీలను పెంచుకోవడం వంటి పనులు మన మెదడుకు శాంతినిస్తాయి. ఈ అలవాట్లు మన మానసిక ఉల్లాసాన్ని కాపాడతాయి.

దీర్ఘ శ్వాస, ధ్యానం, ప్రాణాయామం వంటి మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులు మనస్సుపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి ఏకాగ్రతను పెంచే శక్తివంతమైన సాధనాలు.

ఇతరులతో కలిసి ఉండటం, మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవడం వంటివి మెదడుకు మంచి వ్యాయామం లాంటివే. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండటం, చురుకైన సంభాషణల్లో పాల్గొనడం ద్వారా ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గడాన్ని దూరం చేస్తుంది.

జ్ఞాపకశక్తి బలంగా ఉండాలంటే రోజూ పాటించగలిగే చిన్న అలవాట్లే సరిపోతాయి. నిద్ర, ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత.. ఇవన్నీ కలిసినప్పుడు మన మెదడు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చురుకుగా కూడా ఉంటుంది.

# ఈ కుకింగ్ ఆయిల్స్ వాడితే బరువు తగ్గుతారు.. షుగర్ కూడా కంట్రోల్ లో ఉంటుంది..!

హెల్త్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఆలివ్ ఆయిల్ లో మోనో అన్సాచ్యురేటెడ్



కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీన్ని వంటల్లో ఉపయోగించడం వల్ల శరీర జీవక్రియ వేగంగా జరుగుతుంది. దీంతో శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటంతో శరీరానికి రక్షణ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ వంటల్లో తక్కువ పరిమాణంలో ఈ నూనెను వాడటం ఉత్తమం.

కుసుమ నూనెలో లినోలిక్ యాసిడ్ అనే పదార్థం ఉంటుంది. ఇది బాడీ ఫ్యాట్ కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంతోపాటు బ్లడ్ షుగర్ ను బ్యాలెన్స్ లో ఉంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఉపయోగపడుతుంది.

కొబ్బరి నూనెలో మధ్యస్థ శ్రేణి ట్రైగ్లిసరైడ్‌లు (MCTs) పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో త్వరగా జీర్ణమై శక్తిగా మారిపోతాయి. దీని వల్ల మానవ శరీర జీవక్రియ వేగవంతం అవుతుంది. రోజూ వంటలో కొద్దిగా కొబ్బరి నూనె వాడటం వలన కొవ్వు నిల్వలు తక్కువవుతాయి.

అవకాడో నూనెలో మంచి కొవ్వులైన మోనో అన్సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ నూనెను వంటల్లో వాడితే గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అంతేకాక ఇది జీవక్రియను పెంచుతుంది. శరీర బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ ఇ కూడా ఉండటంతో చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

నువ్వుల నూనెలో పాలీ అన్సాచ్యురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ నూనెను వాడటం వల్ల శరీర బరువు తగ్గడమే కాకుండా ఒత్తిడి తగ్గుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉండటం వలన కొలెస్ట్రాల్ స్థాయిలు సర్దుబాటు అవుతాయి.

బాదం, వాల్నట్, ఫ్లాక్స్ సీడ్, చియా సీడ్ వంటి గింజలు, విత్తనాల నుంచి తయారైన నూనెల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తాయి. అలాగే జీవక్రియను పటిష్ఠంగా ఉంచుతాయి. వీటిని చిన్న మోతాదుల్లో వంటలో వాడటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. జీవక్రియను మెరుగుపరచే, ఇన్ఫ్లమేషన్ తగ్గించే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే ఈ నూనెలను వంటల్లో చేర్చడం వల్ల మీరు ఆరోగ్యంగా బరువు తగ్గవచ్చు.

# ఆరోగ్యంపై రగడ.. గ్రీన్ టీనా? బ్లాక్ కాఫీనా? బరువు తగ్గడంలో దేని ప్రయోజనాలు ఎక్కువ?

హెల్త్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ):గ్రీన్ టీలో ఉండే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలకు ప్రధాన కారణం, ఇందులో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యంగా కాటెచిన్స్. వీటిలో ఎపిగలోకాటెచిన్ గాలేట్ అత్యంత శక్తివంతమైనది.

శక్తి, ఏకాగ్రత:

గ్రీన్ టీలో కెఫిన్ ఉన్నప్పటికీ, దీని మోతాదు బ్లాక్ కాఫీ కంటే తక్కువగా ఉంటుంది. అయితే, ఇందులో ఉండే ఎల్-థియానైన్ అనే అమినో యాసిడ్ మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచుతుంది. ఇది విశ్రాంతిని ఇస్తూనే, ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది, నిలకడైన శక్తి"ని అందిస్తుంది.

గుండె ఆరోగ్యం:

గ్రీన్ టీ రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బ్లాక్ కాఫీ: తక్షణ శక్తికి, మెరుగైన పనితీరుకు

బ్లాక్ కాఫీ ప్రపంచవ్యాప్తంగా ఉదయం పూట ఎక్కువ మంది ఎంచుకునే పానీయం. దీనికి కారణం, ఇందులో ఉండే అధిక స్థాయి కెఫిన్ మరియు దాని తక్షణ ప్రభావాలు.

బరువు తగ్గడం:

బ్లాక్ కాఫీలోని కెఫిన్ జీవక్రియను గణనీయంగా పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించే ప్రక్రియను ప్రేరేపిస్తుంది. వ్యాయామానికి ముందు కాఫీ తీసుకోవడం వల్ల శారీరక,



పనితీరు మెరుగుపడి, ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. ఇందులో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు నిల్వ చేసే ప్రక్రియను తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

శక్తి, చురుకుదనం:

కెఫిన్ నేరుగా కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, తక్షణ శక్తిని, అప్రమత్తతను అందిస్తుంది. ఇది మానసిక పనితీరును గణనీయంగా మెరుగుపరుస్తుంది.

గుండె ఆరోగ్యం:

మితమైన కాఫీ వినియోగం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది కొన్ని రకాల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అయితే, అధిక కెఫిన్ సున్నితత్వం ఉన్నవారికి గుండె దడ వంటి సమస్యలు రావొచ్చు.

తుది నిర్ణయం: ఏది ఎంచుకోవాలి?


గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ రెండింటికీ వాటివైన ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయి. మీ వ్యక్తిగత లక్ష్యాలు, ఆరోగ్య స్థితిని బట్టి వీటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

బరువు తగ్గడం, దీర్ఘకాలిక ఆరోగ్యం కోసం:

గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు, ఈజీసీజీ, ఎల్-థియానైన్ సమగ్ర ఆరోగ్యానికి, క్రమంగా బరువు తగ్గడానికి మరింత అనుకూలంగా ఉంటాయి.

తక్షణ శక్తి, ఫోకస్ కోసం:

బ్లాక్ కాఫీ మీకు తక్షణ శక్తిని, ఏకాగ్రతను అందిస్తుంది. వ్యాయామానికి ముందు ఇది మంచి ఎంపిక. ముఖ్యంగా, చక్కెర, పాలు లేదా క్రీమ్ వంటివి కలపకుండా తాగితేనే ఈ పానీయాల పూర్తి ప్రయోజనాలు లభిస్తాయి. ఏది ఎంచుకున్నా, మితంగా తీసుకోవడం, మీ శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం.



# క్రీడలు





## మరో రెండు రోజుల్లో నా కల.. నా వాగ్దానం నిజం కాబోతున్నాయి..!

స్పోర్ట్స్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఒలింపిక్ విజేత లొవ్లీనా బొర్గొహెయిన్త న కలను సాకారం చేసుకోబోతోంది. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న లొవ్లీనా త్వరలోనే బాక్సింగ్ అకాడమీని ప్రారంభించనుంది. తమ ప్రాంతంలోని యువ బాక్సర్లకు ప్రపంచ స్థాయి వసతులతో కూడిన మెరుగైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఆమె గువాహటిలో కొత్త కోచింగ్ సంస్థను మొదలు పెట్టనుంది. ఈ అకాడమీని మంగళవారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ప్రారంభించున్నారు.



'ఈ అకాడమీ ఒక శిక్షణ కేంద్రం మాత్రమే కాదు. దీంతో నా కల సాకారం అవ్వడమే కాదు నేను చేసిన వాగ్దానం కూడా నెరవేరనుంది. బాక్సింగ్ రింగ్‌లో అడుగుపెట్టాలనుకుంటున్న ఎందరో యువతీ యువకులకు శిక్షణ ఇవ్వాలనుకున్న నా కోరిక త్వరలోనే నిజం కాబోతున్నది' అని టోక్యో విశ్వ క్రీడల్లో కాంస్యతో మెరిసిన లొవ్లీనా వెల్లడించింది.

'లొవ్లీనా బాక్సింగ్ అకాడమీ ద్వారా యువ అథ్లెట్లలో నైపుణ్యం పెంచాలనే నా స్వప్నం ఫలించనుంది. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనేది నా లక్ష్యం. మా అకాడమీలో బాక్సింగ్‌తో పాటు వాళ్లకు క్రమశిక్షణ అలవర్చడం, ప్రశాంతంగా ఉండడం, విజయానికి అవసరమైన మెలకువలు అబ్బుతాయి. ఇందులోని ప్రపంచ స్థాయి వసతులు వాళ్లు దీటుగా రాణించడంలో సాయపడుతాయి' అంటోందీ ఛాంపియన్.

టోక్యో విశ్వ క్రీడల్లో లొవ్లీ 69 కిలోల విభాగంలో కంచు మోత మోగించింది. తద్వారా విజేందర్ సింగ్, మేరీ కోమ్‌ల తర్వాత బాక్సింగ్‌లో దేశానికి కాంస్యం అందించిందీ యువకెరటం. ప్రస్తుతం 75 కిలోల విభాగానికి మారిన తను.. లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో పతకంపై కన్నేసింది.

## వామ్మో.. ఆర్సీబీ టైటిల్ గెలిస్తే ఆయన్ని భరించలేం బాబోయ్!

స్పోర్ట్స్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ని చిత్తుగా ఓడించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఐపీఎల్ ప్రారంభం నుంచి అందని ద్రాక్షగా మిగిలిపోయిన టైటిల్‌ను ముద్దాడేందుకు ఒక్క అడుగు దూరంలో ఉంది. గత 17 ఏళ్లుగా మిగిలిపోయిన కలను నిజం చేసుకునేందుకు ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో ఆ జట్టుకు కోచ్ అండ్ మెంటార్‌గా వ్యవహరిస్తున్న దినేశ్ కార్తీక్ గురించి ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఒక వేళ ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంటే దినేశ్ కార్తీక్‌ను భరించలేమని ఓ స్పోర్ట్స్ న్యూస్ ఛానెల్ ఏర్పాటు చేసిన పాడ్ కాస్ట్‌లో నాసిర్ హుస్సేన్, మైకేల్ అథర్టన్ సరదాగా వ్యాఖ్యానించారు. ఐపీఎల్ ట్రోఫీ ఎదుట జాన్ టెర్రీలా ఫొటోకు పోజులిస్తాడని చెప్పుకొచ్చారు.



గతంలో దినేశ్ కార్తీక్ ఆర్సీబీ తరఫున ఆడాడు. తాజా సీజన్‌లో మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. జట్టు సాధకబాధకాలను దగ్గరి నుంచి చూసిన అతడు.. అందర్నీ ఏకతాటి మీదకు తీసుకొచ్చి జట్టుకు దిశానిర్దేశం చేశాడు. కేవలం డ్రెస్సింగ్ రూమ్‌లోనే కాకుండా బౌండరీ బయట నిల్చొని ఎప్పటికప్పుడు ఆటగాళ్లకు సలహాలు సూచనలు ఇచ్చాడు. లీగ్ దశ ప్రారంభంలో కొంత సతమతమైన ఆర్సీబీ.. ఫైనల్‌కు చేరుకుందంటే అందులో కచ్చితంగా దినేశ్ కార్తీక్ కష్టం దాగి ఉందని చెప్పక తప్పదు.

ఆర్సీబీలో భాగమవ్వడం ఓ ప్రత్యేకమైన అనుభూతి. ఈ జట్టుకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ అలాంటిది. ఐపీఎల్ మొదలైనప్పటి నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాం. మూడు సార్లు ఫైనల్‌కు వెళ్లినా బెంగళూరు కప్పును ముద్దాడలేకపోయింది. ఆ జట్టు ఆటగాడిగా నన్ను కూడా ఆ బాధ వెంటాడుతోంది. ట్రోఫీని కోల్పోతున్నప్పుడు కలిగే ఆ ఆవేదన ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనుభవించాను. బెంగళూరు కోచ్ రూపంలో నాకు మరో అవకాశం వచ్చింది" అంటూ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ దినేశ్ మనోగతాన్ని వెల్లడించాడు.

క్వాలిఫయర్ -2లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా.. పంజాబ్, ముంబయి తలపడనున్నాయి. ఇందులో విజేతగా నిలిచిన జట్టు ఫైనల్‌కు వెళ్తుంది. ఆ టీమ్‌తో మంగళవారం ఆర్సీబీ తలపడుతుంది. 17 ఏళ్ల నాటి ఆర్సీబీ కల ఈ సారైనా నెరవేరుతుందో లేదో చూడాలి.

## మూడు వికెట్లతో మెరిసిన ముకేశ్.. పట్టుబిగిస్తున్న భారత ఏ జట్టు..!

స్పోర్ట్స్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఇంగ్లండ్ గడ్డపై జరుగుతున్న నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత పేసర్ ముకేశ్ కుమార్ (3-56) చెలరేగుతున్నాడు. ఆతిథ్య ఇంగ్లండ్ లయన్స్ కు షాకిస్తూ స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు తీశాడీ స్పీడ్‌స్టర్. దాంతో, ఒకదశలో పటిష్ట స్థితిలో ఉన్న ప్రత్యర్థి కాస్త.. పట్టు కోల్పోయింది. మాక్స్ హొల్డెన్(101) సెంచరీ బాదినప్పటికీ ముకేశ్ విజృంభణత భారత ఏ జట్టు మళ్లీ పోటీలోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో లంచ్ సమయానికి 5 వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసింది ఇంగ్లండ్ లయన్స్. అయితే.. ఇంకా 224 పరుగులు వెనకబడే ఉంది.



ఓవైపు సహచరులు విఫలం అవుతున్నా.. ఓపెనర్ టామ్ హైన్స్(142 నాటౌట్) మాత్రం జిడ్డులా క్రీజులో పాతుకుపోయాడు. భారత బౌలర్లను విసిగిస్తున్న ఈ యంగ్‌స్టర్ జట్టును ఒడ్డున పడేయాలని లక్ష్యంతో ఉన్నాడు. 131 వద్ద రెండో వికెట్ పడిన తర్వాత మ్యాక్స్ హొల్డెన్(101)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు హైన్స్. శతకాలతో చెలరేగిన ఈ ఇద్దరూ జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు.

అయితే.. ముకేశ్ ఈ జోడీని విడదీసి ఇంగ్లండ్ లయన్స్‌కు షాకిచ్చాడు. మరో 12 పరుగుల వ్యవధిలోనే జేమ్స్ రెవ్(8)ను ఎల్బీగా దొరకబుచ్చుకున్న అతడు.. రెహ్మాన్ అహ్మద్‌ను సైతం వెనక్కి పంపాడు. దాంతో, 312తో ఉన్న ఇంగ్లండ్ లయన్స్ లంచ్ సమయానికి 5 వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసింది.

కరుణ్ నాయర్ ద్విశతకం

తొలి ఇన్నింగ్స్‌లో భారత ఏ జట్టు భారీ స్కోర్ చేసింది. ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు వెళ్లిన కరుణ్ నాయర్ (204) ద్విశతకం, సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94)లు వీరకొట్టుడు కొట్టారు. టెయిలెండర్స్ సైతం దంచేయడంతో టీమిండియా 557 పరుగులతో ప్రత్యర్థిని దస్సిపోయేలా చేసింది.

## ఇక బౌలర్లకు పండగే.. త్వరలోనే కొత్త రూల్‌ని తీసుకురానున్న ఐసీసీ..!

స్పోర్ట్స్ న్యూస్ ,01 జూన్ ( క్రాంతి న్యూస్ ): ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకురాబోతున్నది. ఇది బౌలర్లకు పండగలాంటి వార్తే. వన్డే క్రికెట్‌లో గత కొద్ది సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని.. బ్యాటర్లకు ఉపకరిస్తుందనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో కొత్త నిబంధనతో బౌలర్లకు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఒక వన్డే ఇన్నింగ్‌లో రెండు వేర్వేరు బాల్స్‌ను ఒక్కో ఎండ్ నుంచి 25 ఓవర్ల చొప్పున బౌలింగ్ వేస్తున్న విషయం తెలిసిందే. అయితే, క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. జులై నుంచి కొత్తగా ఈ కొత్త నిబంధన అమలులోకి రానున్నది. ఈ రూల్స్ ప్రకారం.. మ్యాచ్ ప్రారంభం నుంచి 34 ఓవర్‌కు రెండు బాల్స్‌ను ఉపయోగిస్తారు. అప్పటి నుంచి ఒక్కో ఎండ్ నుంచి రెండో బాల్స్‌ని ఉపయోగిస్తారు.




అయితే, 35వ ఓవర్ తర్వాత ఫీల్డింగ్ సైడ్ రెండు బాల్స్‌లో ఒకదాన్ని మాత్రమే ఎంచుకొని.. మిగతా ఓవర్ల వరకు అదే బాల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. గతంలో రెండు బాల్స్ వాడటం వల్ల ఒక బంతి చాలా ఎక్కువగా పాతపడకపోవడం వల్ల రివర్స్ స్వింగ్ చాలా అరుదుగా లభిస్తుండేది. కానీ, 35వ ఓవర్‌లో ఒకే బాల్‌ను కొనసాగించడం వల్ల బంతి పాతపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో చివరి 10 ఓవర్లలో రివర్స్ సింగ్ లభించే అవకాశాలు మరింత పెరుగుతాయి. దాంతో బౌలర్లకు మరింత ప్రయోజనకరంగా ఉండనున్నది. వన్డేల్లో బ్యాట్స్‌మెన్ హవా ఎక్కువగా ఉందని.. బౌలర్లకు ఎలాంటి ప్రయోజనం లేదనే విమర్శలు వచ్చాయి. బాల్‌కు, బ్యాట్‌కు మధ్య పోటీ సమతూకంగా ఉండాలని చూడాలని పలువురు మాజీలు డిమాండ్ చేశారు. తాజాగా ఐసీసీ వన్డే ఫార్మాట్‌లో సమతూకం తీసుకువచ్చినట్లవుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

KR TV క్రాంతి
సోమవారం 02 జూన్ 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com

## మరోసారి గేమ్ ఆడేందుకు వచ్చేస్తున్నారు.. 'స్క్విడ్‌గేమ్ 3' ట్రైలర్ రిలీజ్



డబ్బు కోసం సగటు మనిషి ఆడే నెత్తుటి ఆటను కళ్లకు కట్టినట్లు చూపించిన సిరీస్ 'స్క్విడ్‌గేమ్'. ఈ ఫ్రాంచైజీలో రాబోతున్న చివరి సిరీస్ 'స్క్విడ్‌గేమ్ 3' . హ్వాంగ్ డాంగ్ హ్యుక్ దర్శకత్వం వహించారు. తాజాగా దీని ట్రైలర్‌ను టీమ్ విడుదల చేసింది. ఈ ఆటకు ఎలాగైనా ముగింపు పలకాలనే లక్ష్యంతో ఉన్న షియెంగ్ జీ హున్.. ఫ్రంట్‌మ్యాన్‌ను అంతం చేశాడా.. లేదా అనేది ఈ సీజన్‌లో చూపనున్నారు. జూన్ 27 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. ఉత్కంఠరేపుతోన్న ట్రైలర్‌ను మీరూ చూసేయండి.

## అదే నా చివరి చిత్రం కావొచ్చు అంటూ అమీర్ కామెంట్స్..



బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ చేయని ప్రయోగం లేదంటే అతిశయోక్తి కాదేమో. కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేసిన ఆయన ఎన్నో వెరైటీ పాత్రలు పోషించి అలరించారు. ఇప్పటికీ అదే శైలిలో నడుస్తున్నారు. అందుకే అభిమానులు ఆయనని ముద్దుగా బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అంటుంటారు. ఆమీర్ ఖాన్ త్వరలో 'సీతారే జమీన్ పర్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్, తాను చాలా ఏళ్లుగా కలలు కంటున్న 'మహాభారతం' ప్రాజెక్ట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మహాభారతం చిత్రం అనేది తన చిన్నప్పటి కల అని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతీ భావోద్వేగం, ప్రతి మానవ సంబంధం మహాభారతంలో కనిపిస్తుంది. నేను దాన్ని సినిమా రూపంలో మలచాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. ఈ సినిమా నా కెరీర్‌లో చివరి సినిమా కూడా కావొచ్చు అని ఆయన తెలియజేశారు. ఇలాంటి గొప్ప కథ తర్వాత నాకు ఇంకా ఏం చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి. నాకు పని చేస్తూ చనిపోవాలని ఉంది కాని, బహుశా ఇదే చివరి సినిమా అవుతుందని ఆమీర్ అన్నారు. ఈ కామెంట్స్‌తో ఫ్యాన్స్ షాక్‌లో ఉండిపోయారు. మీరు ఎన్నో గొప్ప సినిమాలు చేయాలి, ఇప్పుడే రిటైర్మెంట్ ఆలోచన చేయకండి అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## కాలమే అన్నింటినీ బయటపెడుతుంది : రాజ్ నిడిమోరు సతీమణి పోస్ట్


బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు సతీమణి శ్యామాలి ఇటీవల వరుస సందేశాత్మక పోస్టులతో వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె కర్మ సిద్ధాంతాన్ని ఉద్దేశించి ఒక ఆసక్తికర పోస్ట్ షేర్ చేశారు. కాలం అన్నింటినీ బయటపెడుతుందని అందులో రాసి ఉండటం ఇప్పుడు చర్చకు దారి తీసింది. కాలం అన్నింటినీ బయటపెడుతుంది.. కర్మ సమాధానం చెబుతుంది. ఈ విశ్వం దీనిని నిశితంగా చూస్తుంటుంది" అని రాసి ఉన్న సందేశాన్ని ఆమె ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకున్నారు. దీనికి ఆమె కర్మ, నువ్వు ఏం ఇస్తావో అదే నీకు తిరిగి వస్తుంది అనే హ్యాష్‌ట్యాగ్స్‌ను జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. శ్యామాలి సందేశం వెనుక సారాంశం ఏమై ఉంటుందా అని పలువురు మాట్లాడుకుంటున్నారు. 2015లో రాజ్ నిడిమోరుతో శ్యామాలి వివాహం జరిగింది. వివాహం తర్వాత రాజ్ రూపొందించిన చిత్రాలకు ఆమె క్యాస్టింగ్‌లో సాయం చేస్తుండేవారు. ఇదే విషయాన్ని ఆయన గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. రాజ్ – శ్యామాలి విడిపోతున్నారంటూ కొన్ని రోజుల క్రితం వార్తలు కూడా వచ్చాయి. ఆయా కథనాలను ఉద్దేశించి వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు.



మరోవైపు, రాజ్– డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆయా ప్రాజెక్టులు చేస్తున్నప్పుడు రాజ్ – సమంత మధ్య పరిచయం ఏర్పడింది. సమంత నిర్మాతగా వ్యవహరించిన తొలి ఫీచర్ ఫిల్మ్‌కు రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేశారు. సినిమా ప్రమోషన్స్‌లోనూ వీరిద్దరూ కలిసి కనిపించారు. దీంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతుంది. ఈ వారం తనకు ఎలా గడిచిందో తెలియజేస్తూ సమంత శనివారం కొన్ని ఫొటోలు, వీడియోలు పంచుకున్నారు. ఇందులో ఆమె జిమ్‌లో వర్కౌట్లు, రాజ్‌తో కలిసి పికిల్ బాల్ గేమ్ ఆడుతూ కనిపించారు. సామ్ ఫొటోలు పెట్టిన సమయంలోనే శ్యామాలి కూడా ఈ విధమైన పోస్ట్ షేర్ చేయడం చర్చకు దారి తీసింది.

## సినిమా రీరిలీజ్‌లపై స్పందించిన మంచుమనోజ్.

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నారా రోహిత్ , మంచు మనోజ్ నటించిన సినిమా 'భైరవం' . అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై తదితరులు కీలక పాత్రలు పోషించారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ సినిమా మే30న విడుదలై ఘన విజయం సాధించింది. చిత్ర బృందం నిర్వహించిన మీడియా సమావేశంలో సినిమా రీరిలీజ్‌లపై మంచు మనోజ్ స్పందించారు.



## హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా: ఇలియానా



ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా . గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.

మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు. భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా?" అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. తప్పకుండా వస్తానని బదులిచ్చారు. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరిగింది. అదే ఏడాది ఒక బాబుకు ఆమె జన్మనిచ్చారు. గర్భం ధరించాకా పనిచేయాలనుకున్నా.. కానీ ఈ సమయంలో తలెత్తిన కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో మా అమ్మ, నా భర్త మైఖేల్ నాకు అండగా నిలిచారు. ఈ సమస్యల నుంచి బయటపడే ధైర్యాన్ని నాలో నింపారు" అని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అజయ్ దేవ్‌గణ్ – ఇలియానా జంటగా నటించిన 'రైడ్' 2018లో విడుదలై విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా నిర్మించిన 'రైడ్ 2' మే ఆరంభంలో విడుదలైంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com